నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 268 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 17 మంగళవారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## రంగారెడ్డి జిల్లా ప్రజావాణికి (67 ) ఫిర్యాదులు





**రంగారెడ్డి / నగరనిజం :** ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 52,ఇతర శాఖలకు15, మొత్తం 67 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇంటింటి సర్వేను ఒక ప్రణాళికా పరంగా నిర్వహించాలని, మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావు లేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా, పూర్తి పారదర్శకంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతనంగా ప్రవేశపెట్టిన డైట్ ను సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని రకాల పాఠశాలలో అమలు జరిగేలా ప్రతి ఒక్కరు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



**రంగారెడ్డి / నగరనిజం :** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో సోమవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత మాట్లాడుతూ వికలాంగులు తమకు కేటాయించిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారు పని చోట ర్యాంపులు, కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ వికలాంగులకు సంక్షేమ శాఖ తరపున అమలు అవుతున్న పథకాలను దివ్యంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు నర్సింహాచారి మాట్లాడుతూ అన్ని కార్యాలయాలలో వారికి వసతులు కల్పించాలని, అదే విధంగా సదరం సర్టిఫికేట్ ల జారీలో జాప్యం జరగకుండా చూడాలని పిడి డీఆర్డీఏను కోరడం జరిగినది.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**రంగారెడ్డి / నగరనిజం :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని శ్రీ చైతన్య పాఠశాల నందు నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షా కేంద్రాన్ని పరీక్షల నిర్వహణలో భాగంగా రెండవ రోజు సోమవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల్లోని మౌలిక సదుపాయాలతో పాటు వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులను, పరీక్ష కేంద్రాలకు అనుమతించే క్రమంలో అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

## మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

- **జనవరి 29న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష**
- **ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్**
- **షెడ్యూల్ ప్రకటించిన రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు**

హైదరాబాద్, డిసెంబర్ 16 (నగరనిజం): ఇంటర్మీడియట్ ఫస్ట్ యర్, సెకండియర్ పరీక్షల తేదీలను ఖరారు చేస్తూ సోమవారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటన జారీ చేసింది. ఈ మేరకు షెడ్యూలు విడుదల చేసింది. జనవరి 29న విద్యా ర్థులకు ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష జరుగనున్నది. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు విద్యార్థులకు ప్రాక్టికల్స్, మార్చి 5 నుంచి 25 వరకు పరీక్షలు జరుగనున్నాయి.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- **మరికల్ లో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి పల్లకి సేవ**




నారాయణపేట,డిసెంబర్ 16, ( నగర నిజం ): నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి పల్లకి సేవ కార్యక్రమాన్ని వైభవంగాభక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం మరికల్ మండల కేంద్రంలోని శివాలయంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వైభవంగా నిర్వహించారు. మరికల్ మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలోని అయ్యప్ప స్వామి భక్తులు భారీ సంఖ్యలో మహా పూజ కార్యక్రమంలో హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి అయ్యప్ప పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దీవెనలు అందుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో మరికల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి భక్తులు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## తక్షణమే మెదక్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మించాలి

- **అలాగే రోడ్ నిర్మాణంలో తొలగించిన మహనీయుల విగ్రహాలను యదావిధిగా పునః ప్రతిష్ట చేయాలి.**
- **ఎమ్మార్పీఎస్ మరియు దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.**



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) నవంబర్ 16. మెదక్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం తక్షణమే నిర్మించాలని మెదక్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద దళిత సంఘాల నాయకుల నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ అన్ని కుల వర్గాల సంఘాలకు సామూహిక భవనాలు నిర్మాణ పనులు ఇంకా కొనసాగించడం లేదన్నారు జిల్లా కేంద్రం ఏర్పడి జిల్లా స్థాయిలో అన్ని భవనాలు ఏర్పడినప్పటికీ కూడా కానిది కేవలం మహనీయుల అంబేద్కర్ భవనం ఇంతవరకు నిర్మాణ కార్యచరణ పనులను ప్రజల కార్యక్రమాల కొరకు చేపట్టకపోవడం దురదృష్టమని అన్నారు. 10 సంవత్సరాలుగా నిలిచిపోయిన అంబేద్కర్ భవనం తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధించిన అధికారులకు వివక్షతతో నిర్లక్ష్యానికి తగిన కారణాలు ప్రజావాణిలో వివరించారు. ఎమ్మార్పీఎస్ ఇతర దళిత సంఘాల నాయకులు వివరించి చెప్పారు మరియు ఎస్సీ నిరుద్యోగులకు సంబంధించిన మెదక్ మున్సిపల్ ఎస్సీ రిజర్వేషన్ల దుకాణాలు పటేల్ కుంటలో గల 67. దుకాణాలు వ్యాపార నిమిత్తం కొరకు టెండర్ల నోటిఫికేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. యాచం బచ్చయ్య అనే వ్యక్తికి ఎస్సీలకు సంబంధించిన 15 అక్రమ దుకాణాలను అన్యాయంగా 47 సంవత్సరాలుగా అనుభవిస్తున్నాడని వెంటనే ఆయన నుండి రద్దుచేసి మున్సిపల్ అధికారులు సాధన పంచుకోవాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ నిరుద్యోగ దుకాణాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మడిపడ్డారు.అలాగే మెదక్ వెల్కమ్ బోర్డు,రాందాస్ చౌరస్తా, హెడ్ పోస్ట్ ఆఫీస్, ప్రాంగణంలో మహనీయుల విగ్రహాలను యధావిధిగా రెండు అంబేద్కర్ విగ్రహాలు జగ్జీవన్ రావ్ విగ్రహాల పునర ప్రతిష్టించాలని కోరారు. పది సంవత్సరాల అవుతున్న విగ్రహాలను ఎక్కడి అక్కడే అధికారికంగా ప్రతిష్టించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు.విగ్రహాలను ఈ డిసెంబర్ లోపే ప్రతిష్టాపనలు చేయకుంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కలెక్టరేట్ కార్యాలయం ఫిర్యాదులో పేర్కొన్నారు.దళిత ఎస్సి సామాజిక ప్రయోజనాల పట్ల రాజ్యాంగ హక్కులను జిల్లా యంత్రాంగం అవహేళన పరుస్తుందని అన్నారు.తక్షణమే గత ప్రస్తుత ఫిర్యాదులపై అలసత్వం వీడి విగ్రహాలను అంబేద్కర్ భవన నిర్మాణ. పెండింగ్ లో ఉన్నటువంటిని గుర్తించి నూతన పనులను. బాధ్యత భారంగా నిర్మాణాలను నెరవేర్చాలని.అన్నారు. ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అస్తగల బాలరాజ్ మాదిగ,మెదక్ జిల్లా దళిత సంఘాల సీనియర్ నాయకులు పాతూరి రాజు,ముస్కూరి వెంకట్, ప్రభాకర్,కళామండలి జిల్లా కోశాధికారి అలారం ప్రేమ్ కుమార్, అలారం సుమన్, యేసురత్నం, తొంట దుర్గాపతి, బియస్పి నాయకులు అప్పాచిపల్లి,సురేష్,చంద్రం, మాలల హక్కుల సాధన సమితి నాయకులు బొమ్మల మైసయ్య, నాయకులు మల్లేశం.ఎల్లం నర్సింలు, చంద్రయ్య,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.




# 11వ రోజు మోకాలిపై నిలబడి నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యుగులు




(హావేళ్ళి ఘణపూర్ మండలం మెదక్// నగర నిజం ప్రతినిధి నవంబర్) 16. మెదక్ జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని చేస్తున్న నిరసన సమ్మె 11వ రోజు మోకాలపై నిలబడి ముఖ్యమంత్రి గత సంవత్సరం హనుమకొండ నిరసన టెంట్ వద్ద ఇచ్చినటువంటి హామీ నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని నిరసన తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్ సంపత్,రాజు, కనకరాజు,శ్రీనివాస్, షాంషు కేజీబీవి నుంచి తేజ,స్వరూపరాణి, ధరణి పాల్గొన్నారులిడిమాండ్స్ 1. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి. 2. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి 3. ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలి4. మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలి 5.61 సంవత్సరాల నిండిన ఉద్యోగులకు 25 లక్షల రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి 6. సమగ్ర శిక్ష ఉద్యోగులకు రీఎంగేజ్ విధానాన్ని రద్దు చేయాలి.

# 40 మంది పిల్లలకు పలకలు, నోటు పుస్తకాల పంపిణీ





నారాయణపేట, డిసెంబర్ 16,( నగర నిజం):విద్యాదానం మహాదానం 40 మంది నిరుపేద పిల్లకు పలకలు, నోట్ బుక్స్, పెన్నులు,బలపాలు ఉచితంగా పంపిణీ చేసిన జనతా గ్యారేజ్ గ్రూప్ సభ్యులు విద్యా దానం మహాదానం అని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్, లక్ష్మీ ఆటోమొబైల్ అధినేత బాలాజీ ఎగ్బోటి తెలిపారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో 40 మంది నిరుపేద పిల్లలకు జనతా గ్యారేజ్ వాట్సాప్ గ్రూప్ తరపున పలకలు నోటుబుక్కు, పెన్నులు,పెన్సిల్స్, ఉచితంగా పంపిణీ చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. మానవ సమాజం విద్య ద్వారనే ఉన్నతమైన ఆవిష్కరణలు జరుగుతాయని, ఉన్నతమైన సమాజం సాధించబడుతుందని మనిషి ఉన్నతమైన జీవితం గడుపుతాడని తెలిపారు. నిరుపేద పిల్లలకు తమ వంతు సహాయంగా జనతా గ్యారేజ్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు ముందుకు వచ్చి ఇలాంటి మంచి కార్యానికి సిద్ధపడటం అభినందనీయమని వారు కొనియాడారు. మిగిలిన వాట్సాప్ గ్రూప్‌లకు జనతా గ్యారేజ్ గ్రూప్ ఆదర్శనీయన్నారు . ఈ కార్యక్రమంలో జనతా గ్యారేజ్ గ్రూప్ సభ్యులు రెహమాన్ ,మరియు అంగన్వాడీ టీచర్ హెల్పర్ ,అంగన్వాడీ కేంద్రం పిల్లలు ఉన్నారు.

# విద్యార్థుల పట్ల ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది

- కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్




మహేశ్వరం డిసెంబర్, 16 (నగరనిజం) :విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని కందుకూరు మండల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్ పేర్కొన్నారు, సోమవారం కందుకూరు మండల పరిధిలోని నేదునూరు మోడల్ స్కూల్ ను పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్ రెడ్డి తో కలిసి వారు సందర్శించారు, విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ చార్జీలను అమలుపరుస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, అనంతరం గంగుల ప్రభాకర్ రెడ్డి సొంత డబ్బుతో విద్యార్థులకు బస్సు పాసులు అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర సురేష్ చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్ రూప్ చందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరెడ్డి దర్శన్ అంకగల్ల బాలయ్య వరికుప్పల బాబు తదితరులు పాల్గొన్నారు.


# సమగ్ర శిక్ష ఉద్యోగుల చెవిలో పువ్వు పెట్టుకుని వినూత్నంగా నిరసన



నారాయణపేట,డిసెంబర్ 16,( నగర నిజం):సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా శిబిరానికి తపస్ మక్తల్ నాయకులు నరసింహ గారు, మాగనూర్ మండల నాయకులు వచ్చి మద్దతు తెలిపారు. మా సంఘం ఎల్లవేళలా మీకు మద్దతు ఉంటుందని తెలిపారు. పే స్కేల్ సాధించేవరకు మీ వెనువెంటే ఉంటామని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 18 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న మీరు విద్యాశాఖలో కీలకమని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు ఎలా గౌడ్, అల్తాఫ్ హుస్సేన్, రాజు లు, రాజశేఖర్ గౌడ్, గౌరమ్మ, విజయ,మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈరోజు సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద ఎత్తున చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

# డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోసం వైద్యారోగ్యమంత్రికి వినతి

- మక్తల్, ఆత్మకూరులలో ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



నారాయణపేట,డిసెంబర్ 16,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు ఆత్మకూరులోనూ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి వినతిపత్రం అందించారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కార్యాలయంలో దామోదర్ రాజనర్సింహను కలిసి మక్తల్ నియోజవర్గంలో డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో నియోజకవర్గ ప్రజలు సుమారు 100కు పైగా కిలోమీటర్లు ప్రయాణించి డయాలసిస్ సేవలు పొందాల్సి వస్తుందని, ఇది డయాలసిస్ రోగులకు చాలా ఇబ్బందిగా మారిందని తెలియజేశారు. వెంటనే మక్తల్ ఆత్మకూరులలో డయాలసిస్ సెంటర్లను ప్రారంభించి, డయాలసిస్ రోగులకు ఉపశమనం కలిగించాలని విన్నవించారు. స్పందించిన వైద్యాలకు శాఖ మంత్రి... వెంటనే అధికారులను పిలిపించే మక్తల్ నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు కోసం కావాల్సిన చర్యలను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా డయాలసిస్ సెంటర్లు ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

# కార్మికుల సంక్షేమం కోసం కర పత్రాల ద్వారా ప్రచారం అభినందనీయం

- లేబర్ సెల్ నాయకులను అభినందించిన పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.





హైదరాబాద్ డిసెంబర్ 16 (నగరనిజం న్యూస్ ) కార్మికుల సంక్షేమం కోసం కర పత్రాల ద్వారా ప్రచారం చేయడం అభినందనీయమని పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.లేబర్ సెల్ నాయకులను అభినందించారు.టి. పి. సి. సి. లేబర్ సెల్ ద్వారా తెలంగాణ లో అన్ని జిల్లా లో నియోజకవర్గ లలో కర పత్రాల ద్వారా సభలు ద్వారా, తెలంగాణ భవన నిర్మాణ కార్మికులు, ఇతర నిర్మాణ కార్మికులు, మరియు , అన్ని వాణిజ్య సంస్థలో, పరిశ్రమల లలో పని చేసే అర్హులైన కార్మికుల సంక్షేమం కోసం కార్మిక సంక్షేమ మండలి ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, భీమా పథకాలు, సామజిక భద్రత కోసం, కార్మికుల హక్కుల కోసం మొదలగు ప్రొయోజనాలు కార్మికుల కు వారి కుటుంబ సభ్యులకు ఉన్నందున వాటి ప్రయోజనాలు లబ్ధిపొందడం కోసం కార్మికులకు అవగాహనా కార్యక్రమాలు చేసేందుకు టి. పి. సి. సి. లేబర్ సెల్ కరపత్రాల ద్వార ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ సందర్బంగా లేబర్ సెల్ నాయకులూ గాంధి భవన్ లోటి.పి. సి. సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి వివరించి వారి చేతుల మీదుగా కర పత్రాలు ఆవిష్కరణ జరిపించారు. ఈ కార్యక్రమం లో రాంబాగ్ ప్రకాష్ గౌడ్ (చైర్మన్ ), నల్ల సంజీవ రెడ్డి , %=%. సుజీత్ గాంధీ సప్పిడి భాస్కర్, కాందాడి సుదర్శన్ రెడ్డి, రమేష్, వీరేందర్ గౌడ్, తిరుపతి, మోహన్ రెడ్డి, మహేష్ , %ూ%. శ్రీధర్ గౌడ్, ఎండీ నయీమ్, దుర్గా సింగ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లిల్లీ మేరి



**కొడంగల్ డిసెంబర్ 16 (నగరనిజం న్యూస్ )తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి ని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి లిల్లీ మేరిమర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్బంగా ఆయనకు పులా బోకె ఇచ్చి శాలువాతో సత్కరించారు.**

# భావితరాలకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం

- మేడ్చెల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి.








కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16, (నగరనిజం): భావితరాల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి అన్నారు.సోమవారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి రంగారెడ్డినగర్ లో గల బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్ వైజ్ఞానిక ప్రదర్శన ను బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్.వినోద్ కుమార్ జాదవ్,ట్రస్మా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తే ఉన్నతులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుకున్న చదువును ప్రయోగాత్మకంగా ప్రాజెక్టుల ను తయారు చేయడంలో ప్రతిభ చూపిస్తే సత్ఫలితాలు సాధిస్తారన్నారు. విద్యార్థులకు ఇలాంటి ప్రాజెక్టులు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.నేడు విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అన్ని విధాలుగా ప్రోత్సహించాలన్నారు. విద్యతోపాటు శాస్త్ర,సాంకేతిక రాణిస్తే ఉన్నత శిఖరాల ధిరోహిస్తారని ఆకాంక్షించారు. పాఠశాల చైర్మన్ కరస్పాండెంట్ డాక్టర్.వినోద్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల మనోభావాల కనుగొనంగా చిన్ననాటి నుండే ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్య బుద్ధులతో పాటు విలువలతో కూడిన జీవన విధానాన్ని నేర్పిస్తున్నామన్నారు.ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని వెలికి తీస్తే ప్రతిభావంతులు అవుతారని లక్ష్యంతో వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన పలు నమూనాలను పలు పాఠశాల కరస్పాండెంట్ల తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల తో కలిసి వారు తిలకించారు. ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా జిల్లా ఉపాధ్యక్షులు బిర్రు ఆంజనేయులు,ట్రస్మా ప్రతినిధులు గడ్డమీది బాలరాజు,శ్యామ్,భూపాల్ రెడ్డి,నరసింహులు,దయాకర్, చెప్యాల నరసింహులు గౌడ్, మధు,ఇమ్రాన్,శ్రీశైలం,లీడ్ సంస్థ కో ఆర్డినేటర్లు ముని చౌదరి, ప్రసన్నకుమార్ పాఠశాల ఇంచార్జ్ ఆయేషా, ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి పేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట,డిసెంబర్ 16,( నగర నిజం): ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి మొత్తం 07 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూములకు సంబంధించి గొడవలు పెట్టుకోరాదు అని అందరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కోరారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

• నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట,డిసెంబర్ 16, ( నగర నిజం):ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా, పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామం హరిజన వాడలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా సర్వే కొనసాగుతోందని ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్ లైన్ విధానం ద్వారా పంపించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం సూచించిన ప్రకారం ఖచ్చితమైన సమాచారం క్షేత్రస్థాయిలో సేకరించాలని సిబ్బందికి సూచించారు. హరిజనవాడలోని రెండు నివాసాల వద్ద ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఎలా జరుగుతుందని ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్, ఈడిఎం విజయ్, గ్రామపంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరయం

• కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి




మహేశ్వరం డిసెంబర్ 16 (నగరనిజం) :నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, మీరా?న్ పేట్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వావిళ్ళకుంట తండా, బేగరి కంచే, పంజాగుడ ఆకుల మైలారం కురుమిద్ద, ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు, గుమ్మడవెల్లి సబ్ స్టేషన్ పరిధిలో గుమ్మడవెల్లి మాదాపూర్ కొలన్ గూడా గుమ్మడవెల్లి తండా తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సబ్ స్టేషన్ లలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. కావున విద్యుత్తు వినియోగదారులు రైతులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గడ్డం ఈశ్వర్ కుటుంబానికి బీఎల్ఎం ఫౌండేషన్ బాసట



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 ( నగరనిజం ) : గడ్డం ఈశ్వర్ కుటుంబానికి బీఎల్ఎం ఫౌండేషన్ బాసటగా నిలిచింది. ప్రముఖ డప్పు మాస్టర్ తెలంగాణ ఉద్యమ కళాకారుడు గడ్డం ఈశ్వర్ ఇటీవల మరణించడంతో సోమవారం ఆతని కుటుంబానికి బీఎల్ఎం ఫౌండేషన్ చైర్మన్ బోడ చంద్రప్రకాష్ కుటుంబాన్ని పరామర్శించి ఫౌండేషన్ తరపున నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రముఖ కళాకారుడు గడ్డం ఈశ్వర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈశ్వర్ కుటుంబానికి బీఎల్ఎం ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తుందన్నారు. గడ్డం ఈశ్వర్ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు. కడు పేదరికంలో పుట్టిన ఈశ్వర్ కుటుంబాన్ని మానవతావాదులు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గడ్డం ఈశ్వర్ కుటుంబ సభ్యులు బీఎల్ఎం ఫౌండేషన్ చైర్మన్ బోడ చంద్రప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కొంకణి విజయ్ కుమార్, శివరాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపాలి

• ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలి
• అధికారులకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాలు
• ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 67 ఫిర్యాదులు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 ( నగరనిజం ) :ప్రజావాణి అర్జీలను పెండింగులో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్వీకరించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ%-% 52,ఇతర శాఖలకు%-%15, మొత్తం 67 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇంటింటి సర్వేను ఒక ప్రణాళికా పరంగా నిర్వహించాలని, మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటిస్తూ,తప్పిదాలకు తావు లేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా, పూర్తి పారదర్శకంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతనంగా ప్రవేశపెట్టిన డైట్ ను సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని రకాల పాఠశాలలో అమలు జరిగేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## - జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య-

• శంషాబాద్ ఎలైట్ హోటల్ లో సీపీఐ శతాబ్ది ఉత్సవాల పోస్టర్ ను విడుదల చేసిన జంగయ్య





రాజేంద్రనగర్, డిసెంబర్ 16(నగరనిజం ప్రతినిధి):భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలను రంగారెడ్డి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.1925 లో కాన్పూర్ వేదికగా పురుడు పోసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ ఈ ఏడాది డిసెంబర్ 26 తో 99 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని చెప్పారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ఎలైట్ హోటల్ వేదికగా శతాబ్ది ఉత్సవాల పోస్టర్ విడుదల కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డి, ఓ యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, టి రామకృష్ణ తదితర నేతలతో కలిసి సీపీఐ శతాబ్ది ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు జంగయ్య. ఈ సందర్భంగా మాట్లాడిన పాలమాకుల జంగయ్య... పేద ప్రజలు, కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పురుడు పోసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతాబ్దంలోకి అడుగుపెడుతుండడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామ గ్రామాన భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను ప్రజలకు వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీపీఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల తోపాటు ఎల్బీనగర్ ప్రాంతాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు పాలమాకుల జంగయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు టి రామకృష్ణ, బాతరాజు నరసింహ, ఎం ప్రభు లింగం, బుద్దుల గంగయ్య (కౌన్సిలర్), పబ్బతి లక్ష్మణ్, ఆర్ యాదగిరి, ఎంఏ రియాజ్, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి, ప్రధాన కార్యదర్శి స్వామి, పి సుధీర్, జిల్లా సమితి సభ్యుడు చందు యాదవ్, సైదులు తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి

• మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 ( నగరనిజం ) : తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మేడివల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి నిరుపేదలను ఆదుకోవాలన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ...ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఇందిరమ్మ కమిటీలను కూడా గ్రామాల్లో వేశారన్నారు. అందులో నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆమె కోరారు. ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం సైతం కేటాహించి, ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను అదుకున్నవారవుతారని తెలిపారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు, రాజకీయ ఒత్తిడులకు గురి కాకుండా నిజమైన అబ్దిదారులకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# అయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



చౌటుప్పల్ డిసెంబర్ 16 (నగర నిజం) : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం 7 ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంబించారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలనిప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని, తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తంకోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లేపొందవచ్చన్నారు. రక్త దానంపై అపోహలు వీడాలన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్, కొయ్యడ సైదులు,కాంగ్రెస్ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్,షాదిఖాన చైర్మన్ ఎండీ కరీం, మాజీ సర్పంచి పాశం సంజయ్ బాబు, కంచరకుంట్ల రాంరెడ్డి, ట్రస్ట్ సభ్యులు మురళి బోదుల , రిజ్జు, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా భగవాన్ నామ సంకీర్తన స్రవంతి వేడుకలు



చౌటుప్పల్ డిసెంబర్ 16 (నగర నిజం) మాస పౌర్ణమిని పురస్కరించుకొనిగృహ సీమలో ఇంటింటా భగవాన్ నామ సంకీర్తన సుధా స్రవంతి వేడుకలుగత 88 నెలల నుండి ఇంటింటా భగవాన్ నామ సంకీర్తన సుధా స్రవంతి కార్యక్రమాన్ని పౌర్ణమి రోజున భావన ఋషి కళానికేతన్ చౌటుప్పల వారు నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి చౌటుప్పల్ వలిగొండ రోడ్డులోని కళ్లెం పెంటారెడ్డి కాలనీ లో ఆ కాలనీ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రజిత దంపతుల నివాసంలో భక్తి కీర్తన గాన నీరాజనం నిర్వహించడం జరిగింది.అనంతరం భారతీయ సంస్కృతి సంప్రదాయాల ధర్మనిరతిని సనాతన ధర్మాన్ని ప్రచారం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా శ్రీ భవనా ఋషి కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు శ్రీరాములు మాట్లాడుతూ వెలుగుతున్నప్పుడు హారతిగా మలుగుతున్నప్పుడు సురభిలంగా పరిమళాలను పరివ్యాప్తం చేసే దిశగా మనిషి ధార్మిక సంపత్తిని పెంపొందించుకోవాలని కోరారు.ధన సంపత్తి కన్నా దైవసంపత్తి మిన్న గా భావించాలి. పౌర్ణమి హిందూ సమాజంలో ఒక ప్రత్యేకమైన పర్వదినం అని అదేవిధంగా పౌర్ణమి రోజున చంద్రుని నుండి అమృత కిరణాలు ప్రసరించునని ఈ రోజున మనం సంకల్పించుకున్న సంకల్పాలు వేల రెట్ల ఫలితాలను ఇచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు శ్రీరాములు, గౌరవాధ్యక్షులు గోశిక బిక్షపతి,ఉపాధ్యక్షులు శ్రీమతి బడుగు సావిత్రి, బడుగు బాలరాజు, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజు, ఆర్థిక కార్యదర్శి గంజి మార్కండేయ, సభ్యులు బొప్పాయి సింహాచలం పోలోజు వెంకటాచారి,కాసోజు గిరిధరాచారి, కోనము వినోద,గోశిక బాలరాజు, బడుగు జయప్రకాష్, దార హరికుమార్, పోలోజు కృష్ణ చారి గోశిక స్వామి తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా కిషన్ చౌహాన్ ఎన్నిక



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 ( నగరనిజం ) : రంగారెడ్డి జిల్లా టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా 6 వ సారి కిషన్ చౌహాన్ ఎన్నకయ్యారు. ఈ మేరకు షాద్ నగర్ పట్టణంలో ఈ నెల 14,15 తేదీలలో జరిగిన యూటీఎఫ్ జిల్లా మహసభలలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... టీఎస్ యూటీఎఫ్ ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తూ ఎల్లప్పుడూ విద్యారంగా అభివృద్ధి కొరకే కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడతానన్నారు. నాపై నమ్మకం ఉంచి 6 వ సారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉపాధ్యాయ సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. యూటీఎఫ్ బలోపేతం కోసం తమ వంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు.

# చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి

- సీనియర్ సివిల్ జడ్జీ పి. శ్రీదేవి
- భాస్కర్ లా కళాశాలలో న్యాయ సలహా శిబిరం






షాధ్ నగర్, డిసెంబర్ 16 ( నగరనిజం ) : చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి అన్నారు. సోమవారం నందిగామ మండల పరిధిలోని చేగూరు ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా వారి సహకారంతో చట్టాల పట్ల అవగాహన, న్యాయ సలహా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జీ శ్రీదేవి మాట్లాడుతూ...చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల్లో చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు. చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టం ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ లా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ సీఎచ్.సంజయ్, అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- ఎమ్మెల్యే మల్ రెడ్డికి మంత్రి పదవి కేటాయించాలి
- కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ
- స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలి
- మంచాలలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 ( నగరనిజం ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుండెమోని జయమ్మ పిలుపునిచ్చారు. సోమవారం మంచాల మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ మండల కమిటీ తీర్మాన చేసింది. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి పదవులు రాలేదని ఎవ్వరూ బాధపడోద్దని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ వేదిరే హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా జరిగిన గ్రూప్ -2 పరీక్షలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రెండు రోజులపాటు సజావుగా పరీక్షల నిర్వహణ
- సోమవారం ఉదయం గ్రూప్ 2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం (నగర నిజం ప్రతినిది)తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 15, 16 నాడు 2 రోజుల పాటు నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా మొత్తం 85 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు, ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ స్థానిక ఎస్ఆర్%ఉ%బిజిఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ లను పబ్లిక్ సర్వీస్ కమీషన్ తయారు చేసిందని, పరీక్షలకు అభ్యర్థి రాకపోయినా సంబంధిత అభ్యర్థి బెంచ్ పై ఓఎంఆర్ షీట్ పెట్టారో లేదో కలెక్టర్ తనిఖీ చేశారు తదితరులు పాల్గొన్నారు.

# విలేకర్లతో మొయినాబాద్ మండల కాంగ్రెస్ నాయకుల సమావేశం.



మొయినాబాద్,16(నగర నిజం):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజలకు ఆదర్శంగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడంలో ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకూరి అంద్రూ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అజీజ్నగర్లో ఆయన కాంగ్రెస్ నాయకులు, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంగరి మల్లేష్, మొయినాబాద్ మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మక్బూల్తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆంద్రూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పాలన ప్రజలకు ఆదర్శంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మహిళలు ఉచిత బస్సు, రైతులకు రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ ఎంతో అందుతున్నాయన్నారు. అదే విధంగా చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కాలె యాదయ్య రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తు మన్ననలు పొందిందని మొన్న జరిగిన చిలుకూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి గురుకులాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నట్లు తెలపడం అందరికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమోహం అని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మొయినాబాద్ మండలం నుంచి ఎస్సీ రిజర్వేషన్ అవకాశం వస్తే జెడ్పీటీసీగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కాంగ్రెస్కు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ -2 పరీక్షలు.



మొయినాబాద్,16(నగర నిజం):తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు ఆదివారం,సామవారం రెండు రోజుల పాటు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. మండల పరిధిలోని హిమాయత్నగర్లో గల గండిపేట ఎన్టీఆర్ కుటీరం పాఠశాలలో, చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీలో, కేఎల్ యూనివర్సిటీ అజీజ్నగర్లో పరీక్ష కేంద్రాల్లో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా రెండవ రోజు హిమాయత్నగర్లోని చైతన్య డిమ్ టూబీ ఇంజనీరింగ్ కళాశాలలో 600 మందికి గాను 169 మంది హజరైయ్యారు. విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో 960 మందికి గాను 259 మంది హజరు కాగా అమ్మాపూర్ చౌరస్తాలోని జోగిన్పల్లి బీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 816 మందికి గాను 204 మంది హజరుకాగా, అజీజ్నగర్ సమీపంలోని కేఎల్హాచ్ డిమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో 720 మందికి గాను 183 మంది హజరైయ్యారు. ఆయా కళాశాలల్లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు పోలీసులు కబడ్బీందీగా విధులు నిర్వహించారు.



**మొయినాబాద్,16(నగర నిజం). కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత గారి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న జిల్లా వికలాంగుల సమాఖ్య అధ్యక్షుడు వి.నరసింహ చారి**

## మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ కుమారుడు జన్మదిన సందర్భంగా అయ్యప్ప టెంపుల్ అన్నదాన కార్యక్రమం హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌవులపల్లి ప్రతాప్ రెడ్డి





షాద్ నగర్ ప్రతినిథి డిసెంబర్ 16 నగర నిజం నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ ఎంపీటీసీ -2 కొమ్ము కృష్ణ కుమారుడు కొమ్ము గణేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మాల ధారణ చేసిన అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికి దైవభక్తితో పాటు దేశభక్తి, ఆధ్యాత్మిక చింతన ఉండాలన్నారు. భక్తి మార్గం ద్వార సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సకల సౌభాగ్యాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, గురుస్వాములు దేపల్లె కుమార్ గౌడ్, దేపల్లె అశోక్ గౌడ్ , తుమ్మల నరసింహులు యాదవ్ , నాయకులు చించేటి కృష్ణ, అనిల్ , కొమ్ము పద్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆపన్న హస్తం

- ఆదర్శ హెూమ్స్ అనాధాశ్రమం చిన్నారుల సంక్షేమార్థం 32 వేల చెక్కు అందజేత





రాజేంద్రనగర్, డిసెంబర్ 16(నగరనిజం ప్రతినిధి):ఎల్బీనగర్ లోని ఆదర్శ హెూమ్స్ అనాధాశ్రమం లోని పిల్లలకు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి 11వ వార్డు కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆపన్న హస్తం అందించారు. అనాధ పిల్లల సంక్షేమార్థం కౌన్సిలర్ 32 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ మేరకు సోమవారం నాడు ఆదర్శ హెూమ్ ఎస్సీ ఉపకులాల రాష్ట్ర అధ్యక్షుడు కోగంటి నరసింహ కు కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ 32,000 చెక్కును అందజేశారు. ఆదర్శ హెూమ్ అనాధాశ్రమం లో సేద తీరుతున్న నిరుపేద అనాధ చిన్నారులను ఆదుకోవడమే లక్ష్యంగా తాము ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు.తల్లిదండ్రులు లేని ఎందరో అనాధ చిన్నారులను ఆదుకోవడానికి గాను మానవతా దృక్పథంతో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు చెప్పారు. అనాధ పిల్లలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.అనాధ పిల్లలను ఆదుకోవడానికి తమ వంతు కృషి చేస్తామని ప్రకటించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రంగాయపల్లి ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమలో రాహుల్(23) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



మెదక్ బ్యూరో/నగర నిజం: మనోహరాబాద్ మండలం రంగాయపల్లి ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమలో రాహుల్(23) అనే వ్యక్తి ఈయన చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది... రాహుల్ భార్య మౌని. తల్లి రేఖ తెలిపిన వివరాల మేరకు.... రాహుల్ తండ్రి రాజ్ నారాయణ. కాకా జితేందర్.. ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమంలో పనిచేయడం జరుగుతుంది అని... రాహుల్ నిన్న ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు డ్యూటీ కలదు. రాహుల్ డ్యూటీ కి మధ్యాహ్నం 12:30 కు కంపెనీలో ప్రమాదం జరిగింది వెంటనే కంపెనీ సిబ్బంది కొంపల్లి లోని వెల్ నెస్ హాస్పిటల్ చేర్చడం జరిగింది అని సోమవారం రాత్రి చికిత్స పొందుతూ రాత్రి 9:30 గంటలకు చనిపోవడం జరిగింది అని రాహుల్ తమ్మిని పేరు రోహిత్ అని రాహుల్ గత ఏడు నెలల నుండి పరిశ్రమలో పనిచేయడం జరుగుతుంది అని కుటుంబ సభ్యులు మీడియాతో తెలిపారు.

# మండ్రాజుపల్లిలో దేవస్థాన నూతన పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం







ఖమ్మం (నగర నిజం ప్రతినిది )నేలకొండపల్లి మండలం మండ్రాజుపల్లి గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన నూతన పాలకకమిటీ చైర్మన్ గా బొర్రా కృష్ణారావు,సభ్యులు గా తుమ్మా ఉపేందరావు, నెల్లూరి రంగనాయకమ్మ, జిల్లా ఉపేందర్, గుండు వెంకన్న లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీని ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, కార్యదర్శి శ్రీకాంత్ వారిచే ప్రమాణ స్వీకారం చేయిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య,కాంగ్రెస్ మండల నాయకులు శాఖమూరి రమేష్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జెరిపోతుల అంజని, మామిడి వెంకన్న, కొర్లకుంట్ల నాగేశ్వర రావు,కొడాలి గోవిందరావు, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,జిల్లా బీసీ ఉపాధ్యక్షుడు బోయిన వేణు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, నాయకులు కొమరగిరి హనుమంతు రావు, షైక్ హుస్సేన్ బీ, నెల్లూరి అప్పారావు, యర్రపు బాబు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్.



మెదక్ బ్యూరో/నగర నిజం: రెండు రోజుల పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షల ను జిల్లాలో 16 పరీక్ష కేంద్రాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి అని జిల్లా ఎస్పీ .డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ తెలియజేసారు. రెండవ రోజు గ్రూప్ -2% పరీక్షల సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ఈ రోజు జిల్లా కేంద్రం లోని పలు కళాశాలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తద్వార రెండవ రోజు కూడా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి అని అన్నారు. ఈ పరీక్షలు సజావుగా సాగేందుకు అభ్యర్థులు కూడా చక్కగా సహకరించారని అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా చూసిన నోడల్ ఆఫీసర్, జిల్లా అదనపు ఎస్పీ, డి.ఎస్.పి, సిఐలు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఏడాది పూర్తైనా ఇచ్చిన హామీల అమలు కాలే

- టీచర్లకు ఇచ్చిన హామీలు విస్మరించిన సర్కార్
- హామీలు అమలు చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తాం
- టిఫిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి
- హామీలు అమలుచేయాలనీ అడిషనల్ కలెక్టర్ కు వినతి



మెదక్ బ్యూరో/నగర నిజం: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ( టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి, వెంకట్రామి రెడ్డి లు విమర్శించారు. టీచర్లకు ఇచ్చిన హామీలు అమలుచేయాలనీ డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్లకు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చకపోవడం దారుణమన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇకనుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలన్నారు.ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని వారు డిమాండ్ చేశారు.జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలన్నారు. పెండింగులో ఉన్న డి.ఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పిఆర్సి అమలు చేస్తామని మోసం చేసిందన్నారు.సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాళ్ళకల్ టు వయా జేతే రామ్ తాండా రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం ఎప్పుడు

- ఎన్నాళ్లు ఈ నరకం తాండ వాసులకు తప్పని తిప్పలు
- గత ప్రభుత్వ పాలనలో 1 కోటి 12 లక్షలు మంజూరు
- మరి రోడ్డు నిర్మాణం ఎందుకు ఆగిపోయింది
- అధికారుల నిర్లక్ష్యమా లేక పాలకుల నిర్లక్ష్యమా



అద్వాన స్థితిలో ఉన్న తాండ రోడ్డును చూపిస్తున్న రవి నాయక్



భారీ వాహనాల వెంట వస్తున్న దూలిని భరించలేకపోతున్న వాహనదారులు

మనోహరాబాద్ డిసెంబర్ 16 (నగరనిజం ప్రతినిధి వెంకట్ రెడ్డి ) మనోహరాబాద్ మండల పరిధిలోని కాళ్లకల్ గ్రామ పరిధిలోని జె ఎన్ ఇంటర్నేషనల్ పాఠశాల వద్దా నుండి కూచారం గ్రామ పరిధిలోని జతే రామ్ తాండ వద్ద వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవునా బీటీ రోడ్డు నిర్మాణం కొరకై గత ప్రభుత్వం సుమారు 1 కోటి 12 లక్షల రూపాయలు మంజూరు చేసిందని కూచారం గ్రామసుడు బోయిని మహేష్ యాదవ్ ఆరోపించారు

**● జేతేరామ్ తాండవాసులకు తప్పని తిప్పలు**

బీటీ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేస్తే జెతే రామ్ తండావాసులకు డిలై గ్రామస్తులకు సకల సౌకర్యాలు అన్నుతాయని రోడ్డు వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో రోడ్డుపైన నిరసన వ్యక్తం చేసిన అధికారులు మాత్రం పట్టించుకోలేదని జేతే రామ్ తాండవాసుడు రాజు నాయక్ అన్నారు గతంలో గ్రామం నుంచి అనారోగ్యానికి గురైన వ్యక్తులను సైతం ఆసుపత్రి తరలించే సమయాలలో వాహనాలు పాడైపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు



తాండ రోడ్డును వెంటనే అభివృద్ధి చేయాలి కూచారం గ్రామస్తుడు బోయిని మహేష్ యాదవ్

**● జె ఎన్ ఇంటర్నేషనల్ పాఠశాల వద్ద నుండి జేతే రామ్ తండా వరకు రోడ్డు నిర్మాణం కొరకై చాలా కృషి చేశాను**

జయం ఇంటర్నేషనల్ పాఠశాల వద్ద నుండి జెకేరంతాండవ వరకు రోడ్డు నిర్మాణం కోసం చాలా కృషి చేశానని సొంత డబ్బులతో రోడ్డును అభివృద్ధి చేసినప్పటికీ గాను ఆ దారిలో భారీ వాహనాల రాకపోకలతో రోడ్డు పాడైపోయినదని కూచారం గ్రామస్తుడు బోయిని మహేష్ యాదవ్ ఆగ్రహాన్నికి గురి అయ్యాడు ఇట్టి విషయంలో ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు ఉన్నంత స్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకొని జె ఎన్ ఇంటర్నేషనల్ పాఠశాల వద్ద నుండి కూచవరం గ్రామ పరిధిలోని జేతే రామ్ తాండ వరకు బీటీ రోడ్డును నిర్మించాలని మనోహరాబాద్ మండలం కూచారం గ్రామస్తుడు బోయిని మహేష్ యాదవ్ అధికారులను కోరాడు

**● గత ప్రభుత్వ పాలనలో 1కోటి12 లక్షల రూపాయలు మంజూరు అయిన అధికారులు పాలకుల నిర్లక్ష్యం వల్లే బిటి రోడ్డు నిర్మాణం ఆగిపోయింది**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో బీటు రోడ్డు నిర్మాణం కోసం 1 కోటి12 లక్షల రూపాయలు మంజూరు అయినా పాలకులు అధికారుల నిర్లక్ష్యం వల్లే రోడ్డు పనులు నిలిచిపోయాయి అని తండావాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇట్టి విషయంలో తక్షణమే ఉన్నంత స్థాయి అధికారులు చొరవ తీసుకొని బీట్ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించి తండావాసులకు పక్కా బిటి రోడ్డు నిర్మాణంతో రాకపోకలకు ఎలాంటి అంతరాయము కలగకుండా విముక్తి కల్పించాలని జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నారు

**● నిర్మాణం కోసం నిధులు మంజూరైన రోడ్డు పనులు ఎందుకు ఆగిపోయాయి**

జెఎన్ ఇంటర్నేషనల్ పాఠశాల వద్ద నుండి జతేరం తండావాసులను డిలై గ్రామస్తులను కలుపుతూ కళ్లకల్ నేషనల్ హైవే 44 కలిపే రోడ్డు నిర్మాణానికై నిధులు మంజూరైన రోడ్డు పనులు ఆగిపోవడం పట్ల పలువురు అధికారుల నిర్లక్ష్యం పట్లే రోడ్డు పనులు ఆగిపోయాయని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఇట్టి రోడ్డు పనులను చేపట్టి జేతే రామ్ తండావాసులకు డిలై గ్రామస్తులకు న్యాయం చేకూర్చాలని అధికారులను ప్రజా ప్రతినిధులను అక్కడి గ్రామాల నివస్తులు వేడుకుంటున్నారు.


# చంద్ర నగర్‌లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం.



కుత్బుల్లాపూర్,డిసెంబర్ 16,(నగర నిజం ): చింతల్ డివిజన్ పరిధిలోని చంద్ర నగర్ లో సోమవారం బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ సదానందం కొట్టె ఆద్వర్యం లో చంద్ర నగర్ కాలనీ లో బిజెపి సభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం యువకులు వృద్ధులు బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తీసుకున్నారు ఈ సందర్భంగా యువకులు బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా చింతల్ డివిజన్ బిజెపి కాంటెస్టెంట్ కార్పోరేటర్ సదానందం కొట్టే మాట్లాడుతూ చంద్ర నగర్ కాలనీవాసులు భారీగా తరలివచ్చి సభ్యత నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో.సారా నరసింహ. గంటలగరి శంకర్. రాంసాయి కాట సతీష్. మహబూబ్. దేగ రెడ్డి. మిర్చి గణేష్ . బద్రీ వంశి ప్రశాంత్ కాలనీ వాసులుతదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి శ్రీలత




ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 ( నగరనిజం ) : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో సోమవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత మాట్లాడుతూ.. వికలాంగులు తమకు కేటాయించిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారు పని చోట ర్యాంపులు, కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ.. వికలాంగులకు సంక్షేమ శాఖ తరపున అమలు అవుతున్న పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు నర్సింహాచారి మాట్లాడుతూ.. అన్ని కార్యాలయాలలో వారికి వసతులు కల్పించాలని, అదే విధంగా సదరం సర్టిఫికేట్ ల జారీలో జాప్యం జరగకుండా చూడాలని పిడి డీఆర్డీఏను కోరారు. ఈ కార్యక్రమంలో శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది

- కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్,



కూకట్పల్లి డిసెంబర్ 16,(నగర నిజం ప్రతినిధి నగేష్) :ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ సీనియర్ కార్యకర్త బాబ్జి కుమార్ కు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ వ్యక్తిగతంగా రూ,50 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు బాబ్జి ఆరోగ్య పరిస్థితి పై ఆసుపత్రి వర్గాలను బండి రమేష్ ఆరా తీశారు. బాబ్జి త్వరగా కోలుకునేలా తగు వైద్యం అందించాలని సూచించారు. అదేవిధంగా దీనితోపాటుఆడుకుంటూ నాలాలో పడి ఆదివారం మృతి చెందిన ఫతేనగర్ డివిజన్ కు చెందిన బాలుడు ముజ్మిల్ తల్లిదండ్రులకు వ్యక్తిగతంగా రమేష్ రూ,10వేల రూపాయలు సహాయాన్ని అందించడంతో పాటు జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి రూ.5 లక్షల ప్రభుత్వ సహాయం అందేలా రమేష్ చర్యలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని దీంతోపాటు తాను సైతం వ్యక్తిగతంగా వారికి నిరంతరం అందుబాటులో ఉండటంతో పాటు వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సూరజ్ తివారి, రమేష్, యూసఫ్, శివ చౌదరి, అయాజ్, కిట్టు, రమణ, రజిత, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన సమీర్ ఈర్షాద్

- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సమీర్ కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ ,16,(నగర నిజం): గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపధ్యక్షుడిగా ఎన్నికైన సమీర్ ఈర్షాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిశారు. అనంతరం మంత్రి వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని స్థానాలు కైవసం చేసుకునే విధంగా పనిచేయాలన్నారు.అనంతరం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సమీర్ ఈర్షద్ మాట్లాడుతూ.. తనకు ఓట్లు వేసి గెలిపించిన యువతకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు శ్రేయోభలాషులకు, స్నేహితూలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.గజ్వేల్ నియోజకవర్గ యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రాబోవు ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని చెప్పారు.గజ్వేల్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేందుకు ప్రయత్నిస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వంపై కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మవద్దన్నారు. సామాన్యుడి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని సమీర్ ఈర్షాద్ తెలిపారు.

# డిసెంబర్ 18 న ఎంఎంఆర్ గార్డెన్‌లో సీపీఆర్ పై అవగాహన సదస్సు - డాక్టర్ హనుమంత్ రెడ్డి

- జనతా హృదయాలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న జయ ప్రకాష్ నారాయణ







రాజేంద్రనగర్, డిసెంబర్ 16(నగరనిజం ప్రతినిధి):గుండె జబ్బుల నివారణ కోసం డిసెంబర్ 18వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని ఎంఎంఆర్ గార్డెన్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కేర్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ మల్ రెడ్డి హనుమంత్ రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డి ప్రకటించారు. జనతా హృదయాలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సుకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, లోక్సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ ముఖ్య అతిథిగా హాజరవుతారని వారు వెల్లడించారు. శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో డిసెంబర్ 18న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ హనుమంత్ రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డి వెల్లడించారు. ఆహారపు అలవాట్లు మారుతుండడంతో నేటి రోజుల్లో గుండెపోటు మరణాల సంఖ్య అధికమవుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అయితే గుండెపోటు సంభవించినప్పుడు రోగిని సకాలంలో ఆసుపత్రికి చేర్చలేక పోతుండడంతో మరణాల సంఖ్య అధికమవుతోందని డాక్టర్ హనుమంత్ రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీపీఆర్ తో పాటు ఏఈఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు.గుండెపోటు మరణాల సంఖ్యను తగ్గించాలనే మహొన్నత లక్ష్యంతో ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతోందని, అందువల్ల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ హనుమంత్ రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డి సూచించారు. గుండెపోటు సంభవించినప్పుడు సకాలంలో సీపీఆర్, ఏఈఆర్ నిర్వహిస్తే రోగిని బతికించడం సులభతరం అవుతుందని డాక్టర్ హనుమంత్ రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డి అభిప్రాయపడ్డారు.

# క్యాసారం గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్ ,16,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు ఇందిరమ్మ కమిటీ ఇన్చార్జ్ మరియు మున్సిపల్ అధికారులు గ్రామ ప్రజలు ఇందిరమ్మ కమిటీ అప్లికేషన్ పెట్టుకున్నా అర్హులు నిరుపేద కుటుంబానికి చెందిన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు అందివాళ్ళని కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి ముందుండి ప్రతి ఒక్క పథకాన్ని విజయవంతం చేస్తూ ముందుకు వెళ్తుంది దీనికి అందరు ప్రజల సహకారం ఉండాలని అంతేకాకుండా ప్రతి ఒక్కరు అర్హులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేయాలని ఈ పథకం ముందుకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వంటేరు మల్లారెడ్డి ,గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షుడు సయ్యద్ బాబా, కొండల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కప్ప భాస్కర్ ,అజ్గర్ కన్నా యాదవ్, కుమ్మరి శ్రీను, కప్ప శంకరయ్య ,కప్ప యాదగిరి ,మామిడి యాదగిరి గౌడ్, వడ్డారం స్వామి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



మండలం , డిసెంబర్ ,16,(నగర నిజం): నర్సన్నపేట గ్రామంలో గత వారం రోజుల ఎంబరి సంగయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజి రెడ్డి కనకయ్య ,మహేష్ , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ సీసీ రోడ్ పనులను పరిశీలన.



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్: పురపాలక సంఘ పరిధిలో 4వ వార్డు బోయ కాలనీ యందు రోడ్డు సరిగ్గా లేక తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్న ప్రజల కోరిక మేరకు తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ అక్కడ జరుగుతున్న సీసీ రోడ్ పనులను పరిశీలించి నాణ్యత విషయంలో రాజీ పడకుండా రోడ్డును నిర్మించాలని కాంట్రాక్టర్ గారికి ఆదేశించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్, వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ప్రజ్ఞాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మెడికల్ కిట్ అందజేసిన మద్దూరు సుధన్ రెడ్డి

- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ ,16,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మద్దూర్ సుధన్ రెడ్డి సహకారంతో ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మెడికల్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని గురుకుల పాఠశాలలో హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఒకే మెనూ ఆచరించాలని ఉద్దేశంతో నెలకు ఆరుసార్లు మటన్ చికెన్ తో పౌష్టికాహారం అందించడం జరుగుతుందని ఏం సి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తన మిత్రులతో సమస్యలు తీర్చడానికి తమ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టాపురం కనకరాజు,ఉపాధ్యాయులు, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో జీసస్ ప్రార్థనలు, అలంకరణలు, బిజెపి శ్రేణులూరు ఆందోళన.



మెదక్ బ్యూరో /నగర నిజం: రామాయంపేట మున్సిపాలిటీలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో జీసస్ ప్రార్థనలు, అలంకరణ, ఒకే మతానికి సంబంధించిన యేసు పాటలతో పట్టణంలో కాలేజీలు ఏర్పాటు చేసినప్పటి నుండి రాత్రి 12 గంటల వరకు ఒకే మతానికి సంబంధించి ప్రచారం జరుగుతుంది. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు , కాలనీలో ఉన్న వారు %దీజ్రీ% హిందూ అనుబంధ సంస్థల కార్యకర్తలతో కాలేజీకి వెళ్లి అక్కడ ఇన్చార్జిలుగా ఉన్న టీచర్లు ఉన్నారు కదా మరోసారి ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని సీనియర్ బిజెపి నాయకులు శంకర్ గౌడ్ మీడియాతో తెలిపారు .

# -గంజాయి మత్తు వదిలించండి - ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ

- మత్తుకు అలవాటు పడి యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన





రాజేంద్రనగర్, డిసెంబర్ 16(నగరనిజం ప్రతినిధి):రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గంజాయి మత్తులో పడి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వైజాగ్, ఒరిస్సా ప్రాంతాల నుండి గంజాయి స్మగ్లర్లు గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని హైదరాబాద్ తో పాటు శివారు ప్రాంతాలకు తరలించి యువతను మత్తుకు బానిస చేస్తున్నారని చిలకమర్రి నరసింహ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పోలీసు ఉన్నతాధికారులు గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గంజాయి అక్రమ రవాణాకు చెక్ పెట్టడానికి కిందిస్థాయి అధికార యంత్రాంగానికి ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయాలని చిలకమర్రి నరసింహ పేర్కొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పెద్దకొత్తపల్లి కేజీబీవీని తనిఖీ చేసిన డీఈవో రమేష్ కుమార్





కొల్లాపూర్ డిసెంబర్ 16 (నగరనిజం ప్రతినిధి ఎర్రంనాగేంద్రం) పెద్దకొత్తపల్లి మండలం కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యాలయంలో వంటగది, నిలువఉన్న సరుకులను, పలు రికార్డు లను పరిశీలించారు. అనంతరం డీఈఓ పదో తరగతి తరగతి గదిలో విద్యార్థులకు గణిత పాఠాలు బోధించారు. విద్యాబోధన జరుగుతున్న తీరును అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతు.... కేజీబీవీలకు సరుకులు కూరగాయలు సప్లై చేసే కాంట్రాక్టర్ నుంచి కుళ్లిన కూరగాయలను తీసుకోవద్దన్నారు. నాణ్యత లేని తినుబండారాలతో వంటలు చేసి విద్యార్థులకు పెట్టకూడదని డిఇఓ సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, విద్యార్థులు అనారోగ్యానికి గురైతేవారికి మెరుగైనవైద్యం అందించాలని అన్నారు. అదేవిధంగా వ్యాధులకు గురైన విద్యార్థుల వివరాలను రిజిష్టరులో నమోదు చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం నుండి వచ్చిన ఉలన్ దుప్పట్లను డిఇఓ విద్యార్థినిలకు పంపిణీ చేశారు. విద్యార్థినిలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలోకి రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వెంట కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

# ప్రజావాణికి 21 దరఖాస్తులు

- ప్రజావాణి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,
- నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూలు జిల్లా డిసెంబర్ 16 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజల నుంచి 21 ఫిర్యాదులు వచ్చాయని .. అట్టి అర్జీలను వెంటనే పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధితశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఏడి సర్వే ల్యాండ్ కు 3 పిర్యాదులు, డిఆర్డిఏకు 2, ఉపాధి కల్పనకు 2, జిల్లా శిశు సంక్షేమ శాఖకు 2, విద్యాశాఖ, లేబర్, ఎల్డీఎం, పోలీస్ శాఖలకు సంబంధించి ఒక్కొక్క ఫిర్యాదు అందాగా మిగిలిన ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించిన ఫిర్యాదులుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్ చేన్న కిష్టయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ స్ట్రాంగ్ రూమ్ నుండి ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియను గ్రూప్-2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 16 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం.నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ నుండి మధ్యాహ్నం నిర్వహించే గ్రూప్ 2, పేపర్, 4 పరీక్షకు నిర్వహించే ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియను, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవ సహాయం, అదనపు ఎస్పి రామేశ్వర్, సంబంధిత అధికారుల సమక్షంలో 5 రూట్ల వారీగా ప్రశ్నాపత్రాల తరలించే ప్రక్రియను జిల్లా కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు.ప్రశ్నపత్రాల తరలించే వాహనంతో పాటు కలెక్టర్ బయలుదేరి, పట్టణంలోని సాధన డిగ్రీ కాలేజ్ పరీక్ష కేంద్రం వరకు వెళ్లి, ప్రశ్న పత్రాలను పరీక్షా కేంద్రంలోకి తీసుకెళ్లే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి, మధ్యాహ్నం పరీక్షకు సంబంధించిన ప్రశ్న పత్రాలను ఎన్ని గంటలకి ఓపెన్ చేస్తారని అధికారులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాధన డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని సాధన డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎ ఒక్కరి సెల్ఫోన్లను అనుమతించొద్దని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భద్రత చర్యలను అత్యంత జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలను పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో జరుగుతుందని తెలిపారు.

# మా తెలంగాణ తల్లే మాకు కావాలి.. ఢిల్లీ తల్లి మాకొద్దు

- ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలి
- అర్హులకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలి
- బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు బద్రీనాథ్ గుప్త



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 ( నగరనిజం ) : మాకు మా తెలంగాణ తల్లే కావాలి... ఢిల్లీకి చెందిన బొమ్మ వద్దు, కాంగ్రెస్ తల్లి మాకొద్దు అని బీఆర్ఎస్ యువజన విభాగం మంచాల మండల అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్త అన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఆసరా ఫించన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... పదేండ్లలో సీఎం కేసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాలన చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేక పోతుందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి గల ఆభరణాలు తొలగించడం, బతుకమ్మను తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు నిదర్శనమన్నారు. తెలంగాణ తల్లి రూపం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎవరడిగారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టికి మరల్చేందుకు జిమ్మిక్కులు చేస్తుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చడం, 14 ఏండ్లు అలుపెరుగని పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ గాంధీ కెసిఆర్ ను, మాజీ మంత్రులు కేటిఆర్, హరీష్ రావులను విమర్శించడం, దూషించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి మాజీ సిఎం కేసిఆర్, మాజీ మంత్రులు కేటిఆర్, హరీష్ రావులను దూషించడం మానుకుని, ప్రజా సమస్యలు, పరిపాలనపై దృష్టికి సారించాలని హితవు పలికారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, మోసాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ మోసాలను, అరాచకాలను ప్రజల్లో ఎండగడుతామని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. మళ్ళీ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# సమస్యలు పరిష్కరించకపోతే అసెంబ్లీ ముట్టడిస్తాం : సీఐటీయూ



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 ( నగరనిజం ) : మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కవిత డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్నం భోజన పథకం ఉద్యోగులకు రూ.10 వేల వేతనాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు 48 గంటలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కవిత మాట్లాడుతూ... పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. గుడ్ల బకాయిల పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రు.10 వేల వేతనాన్ని అందించాలన్నారు. పెండింగులో ఉన్న మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల బిల్లులను, వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే మధ్యాహ్నం భోజన పథకం కార్మికులతో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు వై స్వప్న, సీఐటీయూ జిల్లా నాయకులు పి.కృష్ణ, ఏర్పుల నరసింహ, శేకర్, బాలరాజ్, ఎల్లేష్, యూనియన్ అధ్యక్షురాలు అలివేలు, ఉపాధ్యక్షులు గణేష్, పద్మ, సహాయ కార్యదర్శులు శ్రీను, కోశాధికారి సరిత, లక్ష్మమ్మ, స్వాతి, శిరీష, సావిత్రి, రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 ( నగరనిజం ) : గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ ఏ.నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం.. నందివనపర్తి గ్రామంలోని బస్టాప్ వద్ద నిలబడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తికి ఫిట్స్ వచ్చి కింద పడిపోయి అపస్మారక స్థితికి చేరుకోవడంతో పక్కనే ఉన్న ప్రయాణికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చారు. అప్పటికే మృతి చెందాడని, మృతుడి వయస్సు (50) ఉంటుందని నల్లటి జుట్టు, పొడవు 5.6 అడుగులు ఉంటాడని, నల్లటి ప్యాంటూ, స్వెటర్ ధరించినట్లు పోలీసులు తెలిపారు. ఎవరైనా గుర్తు పడితే పోలీసులను సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డు అందుకున్న గోగిరెడ్డి లచ్చిరెడ్డి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 ( నగరనిజం ) : ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డును బీజేపీ రాష్ట్ర నాయకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అందుకున్నారు. ఈ మేరకు ఆయన ఢిల్లీలోని ఆంధ్రా అసోసియేషన్ కాంప్లెక్సులో బహుజన సాహిత్య అకాడెమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ఎంపిక కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. అనంతరం గోగిరెడ్డి లచ్చిరెడ్డి మాట్లాడుతూ... ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డును అందుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తమకు ఈ అవార్డు దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయండి

- పెండింగ్ బిల్లుల గురించి నిలదీసిన ఎమ్మెల్యే హరీష్ రావుకు కృతజ్ఞతలు
- రూ.1500 కోట్లు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- మాజీ సర్పంచుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు
- పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదు
- ఆత్మహత్య చేసుకున్న మాజీ సర్పంచుల కుటుంబాలను ఆదుకోవాలి
- మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిరెడ్డి బలవంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 ( నగరనిజం) : పెండింగులో ఉన్న రూ.1500 కోట్ల రూపాయల బిల్లులను వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాయపోల్ మాజీ సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం జాప్యం వహించోద్దని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి, దేశంలోనే తెలంగాణ పల్లెలకు గుర్తింపు తెచ్చిన సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్యే హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆ అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడం హేయమైన చర్య అన్నారు. పెండింగ్ బిల్లులు ఏడాది కాలంగా అడుగుతున్న ఇప్పటివరకు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1500 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా ఉద్యమం ఆపేది లేదన్నారు. సర్పంచులు సకాలంలో అప్పులు చేసి మరీ అభివృద్ధి పనులను చేపడితే ఇప్పటివరకు చెల్లించకపోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో కనీసం సర్పంచుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మాజీ సర్పంచులు అప్పులు చేసి మిత్తి కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. అప్పులు చేసి గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తే ఇపుడు ఆ అప్పులు తీర్చలేక, చేసిన పనులకు బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్న సర్పంచుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉదృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఘనంగా మధు యాష్కీ గౌడ్ జన్మదిన వేడుకలు

## పిల్లలకు, వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణి చేసిన నేలపాటి రామారావు





ఎల్బీనగర్ /నగరనిజం: టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ జన్మదిన వేడుకలు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మధుయాస్కి గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మధుయాస్కి గౌడ్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు రక్త దానం చేశారు. అనంతరం నేలపాటి రామారావు ఆధ్వర్యంలో వనస్థలిపురం లోని వినాయక వృద్ధాశ్రమంలో దుప్పట్లు, పండ్లు పంపిణి చేశారు. బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ లోని శాంతినికేతన్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించి, నవోదయ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణి చేశారు. జిహెచ్ఎంసి కార్మికులకు పండ్లు పంపిణి చేసారు. ప్రమాదంలో గాయపడిన ఓ పెయింటర్ కు నేలపాటి రామారావు 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డ సత్యనారాయణ ,పాశం అశోక్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు కుట్ల నరసింహ, మకుటం సదాశివుడు, మహిళా అధ్యక్షురాలు స్వర్ణ మాధవి , రత్నకుమారి, ఉమేష్ గౌడ్, బొంగు వెంకటేష్ , వినీష్ రెడ్డి , సుధీర్ , శివప్రసాద్, విజయ్, రవికుమార్,చౌదరి,సుధీర్ రెడ్డి,నరేందర్,అనిల్ పాల్గొన్నారు.





# గ్రీన్‌హిల్స్ కాలనీలోని సాయిబాబా మందిరంలో ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు





ఆర్కేపురం/ నగర నిజం: ఆర్కేపురం డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ లోని సాయిబాబా మందిరం లో చైర్మన్ పల్లే దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు ఆదివారం నాడు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా ఉదయం నుండి గణపతి హెూమం, అభిషేకం, దత్తాత్రేయ అభిషేకం, అన్నదాన కార్యక్రమం తో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ పల్లే దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి గుడి నిర్మించాలనే కళ ఆ బాబా దయతో నెరవేరిందని దానికి చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఈ జయంతి వేడుకలను ఇంత జయప్రదం చేసిన కమిటీ సభ్యులకు కాలనీవాసులకు దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్నదాత బిమిడి కృష్ణారెడ్డి, విమలమ్మ దంపతులకు ఆ దేవుడి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మన్సురాబాద్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో నిత్య అన్నదాన సమర్పణ

## సోమవారం నాడు అన్నదాత ప్రభులు విశ్వరాజు-శ్రీ భార్గవి, ఎం. శ్రేష్ట, రమేష్ రెడ్డి-త్రివేణి దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు





మన్సురాబాద్ /నగర నిజం: మన్సురాబాద్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో ప్రతిరోజు నిర్వహించే నిత్య అన్నదాన సమర్పణలో భాగంగా సోమవారం నాడు అయ్యప్ప భక్తుల కోసం అన్నదాత ప్రభువులు విశ్వరాజు–శ్రీ భార్గవి ,ఎం. శ్రేష్ట ,రమేష్ రెడ్డి–త్రివేణి దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు అన్నదాన సమర్పణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... అయ్యప్ప భక్తులకు ఈ అన్నదాన సమర్పణ చేయడానికి మాకు చాలా సంతోషంగా ఉందని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా అందరిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు, అయ్యప్ప స్వామి మాల దారులు, తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి. రాజమౌళి గుప్తా



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 16,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యూజీడి లోని భాగమైన ఎస్ టి పి ను సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తూ ట్రీట్మెంట్ ప్లాంటును పరిశీలించబడినది.డంపింగ్ యార్డ్ ను పరిశీలించి మున్సిపాలిటీ చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానాలను పరిశీలించి అవసరమైన సూచన చేసినారు.డంపింగ్ యార్డ్ ఆవరణ లోని నాటిన ప్రతి చెట్టును కాపాడాలని సూచించారు.డంపింగ్ యార్డ్ అవరణ మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.డంపింగ్ యార్డ్ లోని కాంపౌండ్ వాల్ చుట్టు వేసిన కలర్ పెయింటింగ్ సందేశత్మక చిత్రాలను పరిశీలించడం జరిగింది.ప్రతినిత్యం పట్టణంలో సెప్టిక్ ట్యాంక్ ద్వారా స్వీకరించే మాలవిసర్జన శుద్ధికరణ ఎఫ్ ఎస్ టి పి ప్లాంటును పరిశీలించి అవసరమగు అన్ని సలహాలు సూచనలు చేయడం జరిగింది.గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ రోడ్ కు ఏర్పాటు చేసే ఇనుప స్వాగత గేటు పనులను వెంటనే ప్రారంభించి, పూర్తి చేయాలని సూచించడం జరిగింది.వారి వెంట మున్సిపల్ ఏ ఈ మహేష్, వర్కి ఇన్స్పెక్టర్ సంతోష్, మున్సిపల్ సిబ్బంది శీను, తదితరులు పాల్గొన్నారుల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి. రాజమౌళి గుప్తా

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE